నూతన భజన కీర్తనలు

శ్రీరస్తు

పీఠిక

మిత్రులారా!

పరబ్రహ్మస్వరూపుడగు శ్రీరామమూర్తి దివ్యచరిత్రమును వాల్మీకి మహాముని లోకమున నవతరింపజేసి పెక్కండ్రనుతరింపజేసెను. అదియాంధ్రీకరించి భాస్కరుడు మొదలగు తెలుగుకవులు మన యాంధ్రలోకమును పావనముచేసిరి. కాని పైవారుచేసిన గ్రంథము లన్నియు పండిత భాషయందు వ్రాయబడి యుండుటవలన వానిసారము సామాన్యజనులకు గట్టుచాటు నిక్షేపముగా నున్నది. పరమపవిత్రమగు రామకథ సుబోధముగ పామరులకు సయితము తెలియజేయగిన రచన చిరకాలమునుండి మనదేశమునకు కావలసియుండుటచూచి పెక్కండ్రచే వ్రాయబడిన కీర్తనలు కొన్నియును మాచే వ్రాయబడి కీర్తనలు కొన్నియును కథాసరళిగా చిరకాలమునుండికూర్చి లోకోపకారము కొరకు యీగ్రంథమును రాజమండ్రినివాసులగు మాదేటి సన్యాసయ్యగారివలన ముద్రించియున్నాము. యీకీర్తనలు మిక్కిలి సులభశైలిని యుండుటయేగాక అడుగువరుస నాట్యముచే రామభజన చేయువారికికూడ మిక్కిలి యుపయోగకరముగా నున్నవి. ఏరీతినైనను రామనామమును స్మరించుటయు రామచరిత్రమున్ను పఠించుటయు సంసారసాగరతరణమునకు సాధనములుగనుక సామాన్యుల కందరకు యట్టిసౌకర్యమును కలుగజేయుటకు తగిన యీకీర్తనలయందు స్వల్పమయినదోషము లేవియైనను కనుపించిన నీళ్ళను విడిచి పాలను గ్రహించు హంసవలెనే పెద్దలు వానిని పరిగణించక సారమునే గ్రహింతురుగాక.

మరిపూడి
ది 22-11-1911

ఇట్లు విన్నవించు తమవిధేయులు
బల్లా స్వామి, అంబటి బాపన్న

కాశీమజిలీకథలు



ప్రథమభాగము	1—0—0
ద్వితీయభాగము	1—0—0
తృతీయభాగము	1—8—0
చతుర్థభాగము	1—8—0
పంచమభాగము	1—0—0
షష్ఠభాగము	1—8—0
శ్రీకృష్ణబోధామృతము	0—12—0
శ్రీకృష్ణునిజీవితచారిత్రము	1—4—0
ఆంధ్రకవులచరిత్రము	3—0—0
ఆంధ్రకవిజీవితములు	3—0—0
శబ్దార్థచంద్రిక	2—8—0
బ్రహ్మాండపురాణము	4—0—0
స్కాంధపురాణము వచనము	1—0—0
శబ్దరత్నాకరము	5—0—0

నవలలు

పద్మావతి (ఆంధ్రదేశాత్మకమగు చక్కనికథ)		1—0—0
సుధాశరచ్చంద్రము (వి॥ ల॥ నరసింహముగారు)		1—0—0
ప్రహ్లాద (బళ్లారి కృష్ణమాచార్యులుగారు)		1—4—0
ప్రమీలార్జునీయము	డిటో	1—4—0
పాదుకాపట్టాభిషేకము	డిటో	1—4—0
ముక్తావళి	డిటో	1—4—0

పైగ్రంథములు వలయువారు:—

మాదేటి సన్యాసయ్య,

బుక్కుసెల్లరు, రాజమండ్రి.

(అని వ్రాసికొనవలెను.

శ్రీరస్తు.

శుభమస్తు అవిఘ్నమస్తు.

సీతారామభజనకీర్తనలు.

విఘ్నేశ్వర ప్రార్థన.

1 [illegible] — ఆదితాళం.

మూషిక వాహన [illegible] గౌరీసుతుడవు విఘ్నవినా
యక [illegible] ||మూష|| [illegible] ప్రియపుత్ర స్వామిగణా
[illegible] ||మూష|| భక్ష్యభోజ్యములు కుక్షి [illegible]
[illegible] స్వామి [illegible] ||మూష|| సకలవిద్యలకెల్ల స్వామి
[illegible] ||మూష|| సద్గురు [illegible] వుమి
[illegible] ||మూష||
[illegible] కరుణ [illegible]
[illegible] ||మూష||

[illegible] ప్రార్థన.

2 [illegible] — ఆదితాళం.

[illegible] ||శర||
[illegible] లిచ్చిన స్వామి కరుణ
[illegible] సేవింతు
[illegible] కలియుగ [illegible]
[illegible] ||శర|| [illegible]
[illegible] ||శర|| [illegible]
[illegible] ||శర||
[illegible] వందనము
[illegible] ||శర|| [illegible]
[illegible] ||శర||

సరస్వతీప్రార్థన,
3 వ కీర్తన—ఆదితాళం.

బ్రహ్మరాణీనీవు కరుణజూడుమితల్లీ వాణిరో నీవిపుడు కరుణతో కృపజూడు ॥బ్రహ్మ॥ ధర్మసంవర్ధనీ కరుణజూడుమాతల్లి నీదాసుడను నేను నీవేగ కరుణింపు ॥బ్రహ్మ॥ కవీశ్వరులపాలి కల్పవల్లియొవాణి వీణావాణినీవు కరుణించి బ్రోవుమి ॥బ్రహ్మ॥ అందముగానాదుకావ్యమందున నీవునిలువవలెనుసుమ్మి కలువరాణీయొవాణీ ॥బ్రహ్మ॥ ధరణిలో మర్రిపూడి పురమందు వున్నట్టి రామభక్తులను కరుణజూడుము తల్లి ॥బ్రహ్మ॥

సీ॥ శ్రీలక్ష్మీకరమైన గోదావరీతీర।
రాజమండ్రిలోన బేర్మితోడ।
సీలంబు గలిగిన శివకులమందున
భువిలోన మాదేటి వారింశజుండు।
సన్యాసయ్యగారు యీరామకీర్తనల్।
రమ్యంబుగా మిగుల శ్రద్ధతోను।
విదితంబుగానచ్చువేయించి యిలలోన।
ప్రకాశింపజేసె వేడ్కమీర।
వాసదరహాసకోటి మన్మధవిలాస।
వారికిసిరులిచ్చి బ్రోవుమీనాధమాధ।
పొందుగా మర్రిపూడి పురనివాస।
దనుజ సంహార శ్రీరఘు రామచంద్ర॥

రామప్రార్థన
4 వ కీర్తన—ఆదితాళం.

యోవీర నీదయా రాదుర రామయ్యా ఎంతవేడినగాని నీదయ రాదుర ॥యోవీ॥ నామీదనీదయా జూపవేమి రామ నీదయరాకుంటె నేనేమిసేయుదును ॥యోవీ॥ ఆసించి నీకొరకు దోసిలొగ్గితినయ్యా కరుణించి ననుబ్రోవు సంపూర్ణకాముండ ॥యోవీ॥ కరిప్రహ్లాదులను

గాచితివసినేనూ ఆనతో వేసితిని రఘుకులచంద్రుడ ।యోపీ॥ పతితపావనబిరుదు వహించినవాని ప్రఖ్యాతిగా నిన్ను వేడుకుంటినిస్వామి ॥యోపీ॥ శరణన్నవారిని రక్షించెవాడవు కుండలిశైన నను కరుణజూడుము స్వామి ॥యోపీ॥ బహువిధములనిన్ను బ్రస్తుతించ మన్నిబ్రహ్మనానుమాటను వ్రాసెను యీశీరు ॥యోపీ॥ ఆపదనొందగ ద్రౌపదిని గాచిన శ్రీపతినీవునా తాపమార్పగ దేవ ॥యోపీ॥ ఎన్నోవిధంబుల నిన్నెనమ్మియుంటి పన్నగ భూషణ కరుణతో రక్షించు ।యోపీ॥ నా విన్నపమాలించి నీవేగదయచేసి వాసిగ నల్లాస్వామి. దాసునిబ్రోవుమి ॥యోపీ॥

క॥ పాలంగొలి మరాళము
కీలాలమున్నుజగించి కైగలెమకీత్రి
గాలుని కప తామాధురి
చాంగి జవిదూచి చెకుగుపరగునవికుడీ।

శ్రీరాము లక్ష్మణ భరత శత్రుఘ్నుల జననము.

5 వ కీర్తన—ఆటతాళం.

ఉదయించెనదిగో శ్రీరాము ఉదయించెగదమ్మ ॥ఉద॥ ఉదయించెరమ్మా యీలోకౌఘులోకములకు పదునాలుగు భువనములు పాలించె శ్రీరాము ॥ఉద॥ శ్రీలక్ష్మణ భరతశత్రుఘ్నులు దశరథరాజునకు నలుగూరు పుత్రులు ॥ఉద॥ గరుడ గంధర్వాది బ్రహ్మరుద్రాదులు నారాయణునికూర్చి మిగుల ప్రార్థించగ ॥ఉద॥ చైత్రశుద్ధనవమి బుధవారంబునాడు పునర్వసు నక్షత్రంబున వేడుకతోడ ॥ఉద॥ కర్కాటకాఖ్య లగ్నమునందునా యపుడు కౌసల్యహారికి రఘురాముని గనిరె ॥ఉద॥ గురువారమునజాను తరిమీనలగ్నమున పుణ్యాదశదినమున కైకముదముతోడ ॥ఉద॥ పద్మనాభునిహంశా మునభరతునిగనిరె గర్కాటకాలగ్న ఆశ్లేషమునందు ॥ఉద॥ శాక్యవారమమర ఏకాదశినాడు విష్ణువంశంబున ముదముతోడుతయపుడు ॥ఉద॥ సుమిత్రాలక్ష్మణశత్రుఘ్నులగనిరె ఉదయించగావేళ తేజ్యముగనె

లిగాను ॥ఉద॥ సురలుఆవేళనూ పుష్పవర్షంబునూ మింటిమీాసూచిగు
రిపించిరావేళ ॥ఉద॥ గంధర్వులావేళ గానముచేసిరి సురదుందుభులు
మాగెఅందమాగా వేళ ॥ఉద॥ ధరణిలో మరిప్రూరి పురమందు వెల
సినా శ్రీరామంగాదు ను ఉదయించె నోయమ్మ ॥ఉద॥

విశ్వామిత్రుడు దశరథుని రామునితనవెంట బంపుమనుట.

6 వ కీర్తన—ఆటతాళం.

దయసేయు శ్రీరాములు। దశరథరాజ। దయాసేయు శ్రీరాములు॥
దయసేయు దశరథ। శ్రీరామ లక్ష్మణులు। దశరాత్రింబులలోనని కొ
ప్పగించెదను ॥దయ॥ నవనంబూ। నేనెపుడు। సేయునాతిగోసయియుపుసు
రక్కసులు। వేగిరమునవచ్చిన ॥దయ॥ వేదికాలస్సై। రుధిరంబులూ
జల్లి మాంసముస్నెరుపుచు। ఉగ్రముతోవచ్చి ॥దయ॥ సారెనారెనా
యజ్ఞాముచెరుతురు। వారిముందర నేనూ। ఓర్వలేకున్నాను ॥దయ॥ నా
మీాదదయవుంచి। కరుణించిబో వునీ। రామలక్ష్మణులను। దయాసే
యురారాజ ॥దయ గావునవేవేగా। బాపాత్ములనుద్రుంచి। లోకవిను
తులుబొందు। శ్రీరామచంద్రుడు ॥దయ॥ వారిగాను వంశపూడి పురి
రామచంద్రుడు। దుష్టరాక్షసులెపు। నిర్భయుడితెడు ॥దయ॥ తీరాముని
వారినీ మనుమూ ఎశ్రీరాము। గావుంవేగమునా। శలవిచ్చియంపుమీా
॥దయ॥ కంటికిరెప్పలూ। గామచండంబున। నీసుతులనుగాచి వెచ్చి
యిచ్చెదవినాను ॥దయ॥

రాముడు విశ్వామిత్రుని యాగముగాచుట.

7 వ కీర్తన—ఆదితాళం.

గాధేయునవనంబూ। గాచేనుశ్రీరాము। యజ్ఞమువిఘ్నము। గా
కుండగావేళ ॥గాధే॥ అప్పుడుమారీచా। విశాలమగువక్షం। ద్రుంచగశత
యోజనములు తూలిపడగ ॥గాధే॥ తూలాముచేవాడు। ధరణందుగూ
లేను। ఘనమారు తబాణం। వేసిముంచెనువాణ్ని ॥గాధే॥ యాగ్నే
యశాస్త్రంబు। దివ్యపంబుగదొడగి। సుబాహునునవక్కు। చేసేసుమూ

వేళ ॥గాధే॥ నేలమీఁదాకూలి యన్నగకక్కసులప్పై నిస్సీమదోశ్శక్తి తూలా(ప్రమదరించి ॥గాధే॥ (దుంచెన్నప శార్దూలుడు దుర్వారుడై మిగుల ఆదనుజులను(దుంచి విజయమునొందెను ॥గాధే॥ ఆందముగ మరిపూశి పురమందు వెలసినా కౌసల్యాగనయుడు కరుణతోడుత యపుడు ।గాధే।

రాముఁడు శివునివిల్లువిరచుట.

8 వ కీర్తన—ఆదితాళం.

రాజశేఖరువిల్లూ విరిచేనూ శ్రీరామ జగము మెచ్చగ యాపుడు ఆనందముతోడ ।రాజ। నాగేంద్రునీ బలిమి బట్టినధంగీని శ్రామన్న. పాలుగ కోదండముబట్టి ।రాజ। నారులెనూబట్టి టంకాన మోగించె పౌరులుచూడగ ధనువు భగ్నము జేసె,రాజ। రామచంద్రుడిటులధనువు బట్టివిరిగి పుడమినద్దరిల్లి కడుమోదమున(మోసె ।రాజ। బయానిధులన్నియునూ కలుకలుబుట్టెనూ మేఘంబులూయపుడు ఘోషించిపోయెను ।రాజ। రవితారలూరాలె అద్భుతంబూగానూసూర్యుడుచంద్రుడు తోవలుదప్పెను,రాజ। జనకాధిపుడున్నూ రామలక్ష్మణులున్నూ విశ్వామిత్రుడునూ సంబుబుతప్పను ।రాజ। బంగాళనేపాళ మొదలైన రాజులునూ ఉన్నవారింకను కడుమూర్ఛనొందిరి ।రాజ। పుడమిలో మరిపూశి నగరమందునయున్న రవికులాబ్ధి రామచంద్రుని ముదముతో ।రాజశే।

శ్రీరామలక్ష్మణ భరతశత్రుఘ్నుల వివాహము.

9 వ కీర్తన—ఆదితాళం.

కల్యాణమూ జేసె దశరథసుతులకు జనకుడుయావేళ ఆనందముతోడ ॥కల్యా। మిట్టిపాడు గునముంచి పందిళ్ళువేసిరి ధరణితోరణమముగ పెళ్ళిరుగు లేసిరి ।కల్యా। వీధు వీధుల యందు వీరభోగముతోటి సందుసందుల యందు సాని భోగముతోటి ।కల్యా। శ్రీరామచంద్రునకు సుగుణా సీలమైన సీతను మోదముతో అం

దంబుగా యిచ్చి ।కల్యా। భరతశతృఘ్నులకు మాలవిశృతకీర్తి యనుకన్యలనిచ్చి కనుమోదముతోడ ।కల్యా। ధరణిలో మరిప్రూడి పురమందు వెలసిన దశరథసుతులకు మోదంబుతోయపుడు ।కల్యా।

వ। ఇట్లు వివాహములైనవెనుక అయోధ్యాపట్టణముజేరి శ్రీరామునికి పట్టాభిషేకమహోత్సవము చాటించగా కైకేయిపరిచారికయగు మందరయనునది యొక్క సౌధంబెక్కి చూచి యిది శ్రీరామచంద్రుని పట్టాభిషేకము గాబోలు. నేనిది విఘ్నంబు చేయవలయునని తొల్లి కౌసల్యాతనయునిచే దనకు గలిగిన చరణతాడనభంగంబు వైరకారణంబుగాగొని యా కైకదగ్గరకు జనుదెంచి యిట్లనియె.

తరళ॥ వినుము కైకా నీవు యిప్పుడు విశదముగ జెప్పెదా
నీసవతి కొమరుడైన రామునికి రాజ్యభారంబిప్పుడు
ముదముతో పురవీధుల మహోత్సవము చాటించెను
సవతితల్లికొడుకు రాముడు సకలభూభాగములకును
అనుభవింపుచుండె యిప్పుడు అకట భరతుడు అతని
యడుగుల బట్టియుండ వలసివచ్చె యేమిజేతునుయయ్యో.

10 వ కీర్తన—ఆదితాళం.

వినవమ్మా కైకమ్మ ।విన్నపంబొక్కటి॥ చెప్పెద వినవమ్మ వనితబంగరుబొమ్మ ।విన। దశరథరాజునిను నమ్మియున్నాడని భామరో యీసరికి పొంగుచుంటివి ।విన। అతనికి నీయందు భరతుని యందును లేశమాత్రమైన ప్రేమలేదమ్మయ్య ।విన। కౌసల్యయందును రామునియందును అధికప్రేమగయుండె దశరథరాజునకు విన। రామునికిప్పుడు పట్టాభిషేకంబు చేయుచునున్నాడు యేమిచేయుదమమ్మా ।విన। సవతితల్లికొడుకు శ్రీరామచంద్రుడు సకల భూభాగములు అనుభవింపుచునుండె ॥విన। అకట భరతుడుయధిక దీనవృత్తినియుండి అతని యడుగులబట్టి గొలిచియుండవలసె ।విన। దేవాసురయుద్ధములో మెచ్చినీకిచ్చిన రెండువరములు యిపుడు కోరవమ్మా నీవు ।విన। ఒకటవవరమునను భరతునికిబట్టంబు గట్టింపుమ

నికోరవమ్మా నీవుతల్లి ॥విన॥ రెండోవరమునకు రాముని అడవిలో తాపసవృత్తిని పదునాలుగేండ్లచట ॥విన॥ పంపించమనిచెప్పు నాతల్లి కైకమ్మా దశరధరాజునకు వేగమున జెపుమీ ॥విన॥ వాసిగమరి ప్రూడి పురమందు వెలసిన సరిహరినియిపుడు పంపించమనిచెప్పు ॥విన

11 వ కీర్తన—ఆదితాళం.

వినవయ్యా ప్రాణేశ నాముద్దుప్రాణేశ నాకోర్కెదీర్చుమీ కోమలాంగహృదయా ॥వినవ॥ తొల్లినీవునాకు జయంతిపురమున మెచ్చియిచ్చినట్టి రెండువరములుయిపుడు ॥విన॥ యిప్పుడీయవలయు నాప్రాణనాధుడ నాముద్దుప్రాణేశ నజునికుమారుడ ॥విన॥ తొలివరమునకు భరతునికిపట్టంబు అందముగాగట్టు నాప్రాణనాధుడ ॥విన॥ ద్వితీయవరమునకు రామునిఅడవిలో నారచీరెలుగట్టి తాపసవృత్తిని ॥విన॥ పదునాలుగేండ్లచట ఫలములనుభక్షించి ఆనతిమాపూర్తయినాక రమ్మనుమీప్రాణేశ ॥విన॥ యిక్ష్వాకువంశమున మహీశులెల్లను పలికితప్పరుస్వామినాప్రాణనాధుడ ॥విన॥ కులధర్మములునీవు జెరుపకుమీప్రాణేశసత్యము విడచుట ధర్మమెభూపాల॥విన॥బొంకితేమో రాజ నీముందరనునేను ప్రాణమువిడుతును సత్యముసత్యము॥విన॥ధరణిలో మరిప్రూడి పురమందు వెలసిన పరమేశ్వరుడునన్ను ఘనతతోరక్షించు ॥విన॥

రాముడు దశరధ మొదలైనవారికి చింతవలదనుట.

12 వ కీర్తన—ఆదితాళము.

పదునాలుగేండ్లునూ పదునాల్గుదినములుగా బుచ్చివచ్చెదనేను చింతింపకుడుమీరు ॥పదు॥ యెప్పుడువలెనీవు సమముగపక్షంపు వరుదీశనీకింత చింతయేలనుతండ్రి ॥పదు॥ కైకమ్మమీదాను కోపమువద్దుర తండ్రి పినతల్లితోనీవు అనురాగముగవుండు ॥పదు॥ వలగొనితత్పాద వనజంబులకుమ్రొక్కి తండ్రికిప్రణమిల్లి వందనమొనరగెను॥పదు॥ఆవెంటనేలేచి కైకదగ్గరికెళ్ళి పినతల్లికప్పుడు వందనమొనరగెను ॥పదు॥ సౌమిత్రిదగ్గరకు వెళ్ళిశ్రీరాములు సాష్టాంగములుజేసె కోర్కెతోడుత యపుడు కౌసల్యదగ్గరకు అందముతో యేతెంచితల్లికిప్రణమిల్లివందన

మోహన కన్నె॥ పదు॥ అమ్మరో మాతల్లి కౌసల్యవినవమ్మ సెలవియ్యవమ్మరో పోయివచ్చెదను॥ పదు॥ వాసిగ మ్మరిపూడి పురముపరమేశునికి కరుణయున్నుండెను ఏమిసేయుదునమ్మ ॥అమ॥

క॥ ఇటులని రాముడు చెప్పఁగ
ప్రళయముబోలె మూర్ఛనుఁ
బొందియు భూస్థలిమీఁద వ్రాలి
తనయుని కిట్లనిచెప్పె తల్లియుఁ.

కౌసల్య దుఃఖించుట.

మత్తకోకిల.

లిప్తనిర్మలభూతి భాసురలేమచూచి విపావనం
తప్తచిత్తముతోడనిట్లను తనయుడా నినుమోచిని
గుప్తికైకని యెట్టకేనియుగోడ్డుపోగితిసంచునే
సప్తవింశతి వత్సరంబులు సంతసంబుననుండితిన్.

తనయా నినుబాసి నేనెట్లుయుందురా ఏమిసేయుదునే నెందుజొత్తురా కొడుకా ॥తన॥ పుత్రికామేష్టిలో పుత్రుడనినుగంటె పరమసంతోషముతో నిన్నుగంటినికొడుక ॥తన॥ ఎన్నో నోములునోచి నిన్నుగంటిని కొడుకా నానోముఫలమిట్లు పండియుండెర కొడుక ॥తన॥ సవతికైకకోర్కె సిద్ధించెరాకొడుక మాయదారికైకమ్మ యెంతపనిజేసెరొ ॥తన॥ నిన్నుబాసితనయా నిముషముండగలనా మాయదారిబ్రహ్మ నానోముయిటువ్రాసె ॥తన॥ విపినమునకునిన్ను బొమ్మనకైకకు నోరెట్లయాడెర మాయదరిసవతికి ॥తన॥ తండ్రిసింహాసనము గైకొందువనినేడు ఆసతోయుంటిని నాముద్దుకొమరుడ ॥తన॥ ఏపాపము నేను జేసితినో కాని నేత్రోత్సవమునేను జూడనైతిరకొడుక ॥తన॥ పుట్టినప్పటినుంచి మదితల త్క్రసీత విపినాముయెరుగదు నాతల్లిసీతమ్మ ॥తన॥ సీతనునీవెట్లుసాకుతావుకొడుక మృగములకు భయపడును వెలదిబంగరుకన్య ॥తన॥ నీముద్దుతమ్ముడు లక్ష్మణుడున్నాడు తనయునిగభావించి కాపాడుమీతండ్రి ॥తన॥

భద్రముభద్రము జాగ్రత్త గావేళ్ళి శుభమూనరాఘవయ్య నాముద్దరా యుడ ॥తన॥ వసుధలో మరిప్రూడి పురమందు వెలసిన పంకజాతునికిదు ణ మనమీదయిట్లుండె ॥తన॥

క. ఈవార్తకు మునుదైవము
చావ్రసగడె మెట్టిపాపజాతినోనాకుఁ
బోవ్రనె యిడుమలగుడువం
గావలసిన కార్యమొకటి గలుగగవుత్రా.

క. అంతట రామచంద్రుడును
సీతాలక్ష్మణసమేతంబుగాఁ
అడవికియే తెంచెనపుడు చిన్నదనమునఁ.

సీత శ్రీరామ లక్ష్మణులు అడవికే తెంచుట.

14 వ కీర్తన—ఆదితాళం.

కౌసల్యాతనయుడు కాననమునకేగ సీతాయు లక్ష్మణుడు ము వ్వారుగూడికాని ॥కౌస॥ పినతల్లికయికమ్మ యెంతపాపిష్టమ్మ అన్యామె రుగనివారి అడవికిబంపింది ॥కౌశ॥ జటావల్కలంబూలు పొందుగాధరి యించి నారచీరలు వారుఅందముతోగట్టి ॥కౌశ॥ గంగదాటీవారుభర ద్వాజాశ్రమునకు భరద్వాజమునివరుడు ఫలములందివ్వగ॥కౌశ॥కాం తామణినిగూడి కౌసల్యతనయుడు అందముగచిత్రకూటమునకునేగిరి కౌస॥అంతలో దశరధుడు పుత్రశోకంబున స్వర్గమునకేగెను హాపుత్ర యనుచున్న॥కౌశ।అంతటను వశిష్టుడతివేగమునవచ్చి త్వరగానుభరతు నికివార్త నంపించె॥కౌశ।భరతుండు ఆవార్తవినగాన త్వరగాను లక్ష్మ ణశత్రుజ్ఞానినమేతంబుగాను।కౌశ। వజ్రపురమునుంచి అయోధ్యకేతెం చె రాములేనినగరు శూన్యమయితోచెను।కౌశ। ధరణందు మరిప్రూ డి పురమందువెలసిన రామలక్ష్మణ సీత ముఫ్వారు వెళ్ళిరి ॥కౌశ॥

భరతుడుతల్లిని పట్నంబు శుభంబెడబాసినదని అడుగుట.

గీ. వందనంబులు మాతల్లి వసుమతీశు
నకునుక్షేమమె శ్రీరామునకును శుభమ

సౌఖ్యముగనున్నవాడ లక్ష్మణుడుసీత
కుశలమా తల్లులును సుఖదశలదనర.

వ. ఏమమ్మా యీనగరుచూడగా పరిజాశూన్యంబయి శుభం బెడబాసినటుల దోచుచున్నది ఇదియేమమ్మా.

కైక భరతుని పట్నమేలుకోమనుట.

గీ. వినరనాపుత్ర మీతండ్రి మునుపుయిచ్చినట్టివరములు రెం టినే నర్థినడిగి యొకటినినీకు పట్టంబు యొనరగట్టి యొకటిని రామునడ విలో ననుపగాను. వ. నేనువేసినటువలె సీతాలక్ష్మణసమేతుడయి రా ముడరణ్యంబునకు బోయిన పుత్రవియోగ శోకంబున మీతండ్రి స్వ ర్గగతుండయ్యెగాన ఇంక నిశ్శంకచే రాజ్యభారము పాలింపుముపుత్రా

భరతుడు తల్లిని దూషించుట.

15 వ కీర్తన—అటతాళం.

యెంతపనిజేసితివే కైకమ్మనీవు యెంతమూర్ఖురాలెనె। యెంత॥ యెంతపనిజేసితివె మూర్ఖురాలానీవు గాంతారమునకు రామునిబొమ్మా వ ।యెంత। నోరెట్లుఆడెనే మూర్ఖురాలనీకు నిన్నేమిజేసిరి కపటయో చనరాలా ।యెంత।·తల్లీవిగావమ్మా రాక్షసివిగాని నీగర్భమునబుట్టిరా మునికిద్రోహినైన ।యెంత। పరమపుణ్యాత్ముని అడవికిబంపితివికౌసల్యా దమ్మలకు దుఃఖమొలదని జెపుదు ।యెంత। విపినాములోరాము జట మూలుధరియించి యుండగపుడమిని ధరించిభోగములు।యెంత। పొం దగలనానేను వట్టిమాటలుగాని అన్ననుయెడబాసి నిమిషముండగలన యెంత। అన్నమొగముయింక యేతెరంగునజూతు నాచిత్తవృత్తిరిగినా చరితమువిని।యెంత।రామునికి ద్రోహినిగ మనసెంతనొచ్చెనో రాము నికినామీద।యెంత। దీనికి సుమిత్రాపుత్రుండునామీద యెంతకోపిం చెనో యేమిచేయుదునేను।యెంత।మావదినసీతమ్మ యెంతకోపించెనో జనకునికూతురు జననియాసీతమ్మా।యెంత। నీనిమిత్తంబున నెన్నిచేటు లబుట్టె మాకోనమైనీవు రక్కసివైపుడితివి ।యెంత। యెంతపాపమునకు వడిగట్టుకుంటివి పాపజాతివినీవు నీమొగముచూడరాదు ।యెంత।వసుధ

లో మఱ్ఱిపూడి పురమందు వెలసిన నాయన్న రాముని నీవు యెంత పనిజేసితివె ॥యెంత॥

భరతుడు చిత్రకూటమునకు వెడలుట.

16 వ కీర్తన—ఆదితాళం.

వెడలెను భరతుడు చిత్రకూటమునకు రామునిదగ్గరకు వెడలెను భరతుడు। వెడ। రాము న్నస్థలము భరద్వాజునిచేత వేగమునతా నెరిగి రాముదగ్గరకొచ్చె। వెడ। అన్నదగ్గరకొచ్చి దన్నామూలను బెట్టి రాఘవుడప్పుడు ఆలింగనము జేసె॥ వెడ॥ సుమిత్రానందనకు భూమీశసుతకు నీవప్రణమిల్లి అప్పుడు వందనమొసగెను॥ వెడ॥ తమతండ్రి పరలోకగతుడయినవార్తను శ్రీరామునకప్పుడు చెప్పెను భరతుడు। వెడ। చెప్పగ విని రాము మూర్ఛాపరవశుడయ్యె జనకరాజపుత్రిసౌమిత్రియప్పుడు। వెడ మృతిబొందినట్లుండి కొంతతడవుకు లేచి శోకాగ్నులు మింగుల విలపించదొడగెను॥ వెడ॥ సీతాయు లక్ష్మణుడు సమేతంబుగాను స్నానంబులను జేసె అందరప్పుడుగూడి ॥వెడ॥ పుడమిలో మఱ్ఱిపూడి రామచంద్రుడు తండ్రికి తిలోదకంబులను విడచె ॥వెడ॥

భరతుడు రాముని బ్రతిమాలుట.

17 వ కీర్తన—ఆదితాళం.

అన్న నామనవి వినుమా శ్రీరామచంద్రుడ నామనవి చేకొని నన్ను రక్షించుమీ ॥అన్న॥ నావిన్నపమాలించి నీవేగ దయచేసి ముదముతో అయోధ్య పాలింపుమా యన్న ॥అన్న ॥నీదగు యీ రాజ్యలక్ష్మిని నేనిపుడు భరింపజాలను మా యన్న రాఘవ ॥అన్న॥ ప్రజాపరిపాలనము పావనలీలాతో భువనభారము నీవు పాలింపు కరివరద ॥అన్న। ధరణిలో మఱ్ఱిపూడి పురమందు వెలసిన మత్స్యావతారుడ సాకేతపురమురమ్ము। ఆ రాజ్యభారము నీవు అందముగ పాలించి నన్ను కృతార్థునిగ జేయుము మా యన్న ॥అన్న॥

రాముడు సమాధానముచెప్పుట.

18 వ కీర్తన—ఆదితాళం.

యేమిరాతమ్ముండ యిటులాని బల్కెదవు కులధర్మములునీవు విచారింపకుండ ॥యేమి॥ నావంటితనయుండు దశరథుంటీదండ్రి సత్యంబుపాలింప కుంటేనుతమ్ముండ ॥యేమి॥ లోకమెల్లుందూను నాముద్దుతమ్ముడా నావ్రతమునిండినకా అయోధ్యకొచ్చెదను॥యేమి॥కిన్నరకింపురుషా గరుడగంధర్వాది మొదలైనవారలు రావణునిదుంచుటకు ॥యేమి॥ కోరుచున్నారు వాణ్ణిద్రుంచినను వచ్చెద అయోధ్యకెళ్ళుమి తమ్ముండ॥యేమి॥ తల్లిమీదనునీవు కోపముసేయకు సమ్మతితోయుండుమి నాముద్దుతమ్ముడ ॥యేమి॥ పుడమిగోమరిపూడి పురవరముడైనట్టి నరహరిని దలచుచును రాజ్యంబుపాలించు ॥యేమి॥

భరతుండు పాదుకలనుగొని అయోధ్యకేగుట.

క. అన్నా నీవిటుచెప్పుచు
నున్నను నేనేమిసేతు నుర్వీభారం
బెన్నివిధంబుల బూనను
నన్ను కటాక్షించిరమ్ము నరలోకనుతా.

వచనం॥ ఇట్లుఅనగా రాముండు పాదుకలివ్వగా పాదుకలకొని అయోధ్యకువెళ్ళి భరతుండు రాజ్యము పాలించుచుండెను.

రామునికడకు శూర్పనఖ వచ్చుట.

19 వ కీర్తన—అటతాళం.

ఎంతచక్కనివాడవు శ్రీరామచంద్ర ఎంతచక్కనివాడవూ॥ఎం॥ చక్కనివాడవూ రామనృపాలుడా చక్కదనముజూడ ఎంతోవింతగయుండె ॥ఎం॥ రామచంద్రునిబోలు హేమసన్నిభాకార యేతల్లిగన్నదో కోసుకుమారుడ ॥ఎంత॥నాచక్కదనమునకు నీచక్కదనమునకుమనయిద్దరకుజోడు కుదిరియుండెనురామ॥ఎంత॥సీతానుయాలనుయుంచుకొనియున్నవు సీతపడిచిపెట్టి నన్నుబొందుమురామ॥ఎంత॥ సీతకోరిన

వస్త్రాభరణములను దెచ్చి యిచ్చెదనీకిపుడు నాకోర్కె దీర్చుమి ॥ఎంత॥ జటావల్కలంబులు నీకేలవిడువుము కడువేస్కతోడుత కాంతుడవను పొందు ॥ఎంత॥ ధరణిలోమరిప్రూడి పురమందు వెలసిన సద్గుణశ్రీశౌరి చక్కనివాడవు ॥ఎంత॥

రాముడు శూర్పనఖను తన్ను వరించకూడదనుట.

20 వ కీర్తన — అటతాళం.

తగున యిటుబల్కదగున దానవినీవు తగునయిటుబల్కదగున తగున యిటుబల్కుటకు న్యాయమదానవి వినుముచెప్పెదనీకుప్రాణి ణియివ్వదు ॥తగు॥ఓ నెశూర్పనఖా నీచక్కదనమును జూదినపురుషుండు నీతోనుసుఖయించి ॥తగు॥ నీతోనురతికేళి బొందకుండుటకు ధర్మంబుకాదు నాకంటెసుందరుడైన ॥తగు॥ నాముద్దుతమ్ముడు లక్ష్మణుండల్లదుగో అతడు భార్యనువిడచి యేకీగనున్నాడు ॥తగు॥ అతనియొద్దకుబోవె ఓ నెశూర్పనఖా పరమసుందరుడతడు సద్గుణసాంద్రుడు ॥తగు॥ వాసిగమరిప్రూడి పురమున సౌమిత్రి నీచెక్కిలి కొనగోటచీరి ముద్దాడును ॥తగు॥

శూర్పనఖ లక్ష్మణుని తన్ను పొందుమనుట.

21 వ కీర్తన — ఆదితాళం.

ఓలక్ష్మణా వినుమానేను జెప్పెడిమాట తెల్లంబుగావినినాకోర్కె దీర్చుమి ॥ఓల॥ నీమీదనేచాల భ్రమయుంచితినిస్వామి నామోహముదీర్చుమి మన్మథాకారుడ ॥ఓల॥ నీయొద్దకునన్ను వెళ్ళుమనిరామయ్యనాతోనుమీయన్న చెప్పెనులక్ష్మణా ॥ఓల॥ నీయుల్లములోపల సందియంబువిడిచి శీఘ్రముగనాతోను రతికేళిదేలుమా ॥ఓల॥ రావోయిలక్ష్మణా మరిప్రూడి వరదపాదుతో నాకోర్కె దీర్చుమిలక్ష్మణ ॥ఓల॥

వ॥ యిట్లని రక్కసిపలుకగ లక్ష్మణుండు విని దానినిబట్టి ముక్కుచెవులుకోయగ శూర్పనఖ కోపించి రావణునితో జెప్పుట.

శూర్పనఖ రామలక్ష్మణులు తనముక్కు గోసిరని అన్నతో జెప్పి దుఃఖించుట.

22 వ కీర్తన — ఆదితాళం.

అన్న రావణ వినుమా యేమి సేయుదు నేను యేమి సేయుదు నేను యింకెటుల బ్రతికెదను ॥అన్న॥ నాముక్కు జూడుము నాయన్న రావణా ఎంత మోసమాయె యేమి సేయుదునన్న ॥అన్న॥ అడవిలో యిద్దరూ రాజులు రావణ పినతల్లి వరముచె వనముకే తెంచిరి ॥అన్న॥ దశరథ సుతులన్న రాక్షసవధులన్న తడయక యిప్పుడు అడవికే తెంచిరి ॥అన్న॥ వారు నన్ను జూచి నామీద భ్రమయించి కింతు కేళి నన్ను రమ్మని బిలచిరి ॥అ॥ రమ్మనగా నేను రానాని జెప్పితిని నన్ను జూచి వారు నామీద గోపించి ॥అ॥ నాముక్కు చెవులు ఖడ్గముతో గోసి బోయిరీ యన్నతో జెప్పుకోమనిరి ॥అన్న॥ రాము భార్య అయిన సీతాదేవియనెడు కుసుమకోమలి మెంతో చక్కగ యుండెను ॥అన్న॥ గావున యీ రామలక్ష్మణుల వధియించి సీతతో సుఖకేళి దేలుము మాయన్న ॥అన్న॥ ధరణిలో మరిప్రిపూడి పుర రాజచంద్రుడు నన్నీరీతిని జేసె యేమి శేయుదు నేను ॥అన్న॥

శూర్పనఖ సీతను వర్ణించి రావణునితో జెప్పుట.

23 వ కీర్తన — అదితాళం.

ఏరి యీ చెలియకు బోలిన చెలియలు యీ రేడు లోకములో వెతికి చూచినగాని ॥ఏరి॥ నాతరమ వర్ణింప బ్రహ్మకయినను వశమ వర్ణించుటకు యవరి వశమన్న రావణ ॥ఏరి॥ లేత వెన్నెల నవ్వు మొగము గల చిన్నది కలువ రేకుల బోలు కాంత నేత్రంబులు ॥ఏరి॥ చెక్కిళ్ళు అద్దాల తళుకులను బోలును మోవి దొండపండు అన్నయ్య రావణ ॥ఏరి॥ పలువరుస పగడంపు తీగిని బోలును దంతాలు దానిమ్మగింజలును బోలును ॥ఏరి॥ పూబోణి పాలిండ్లు నారింజపండ్లన్న తమలపాకుల బోలు చెలియ హస్తములన్న ॥ఏరి॥ సింహ మధ్యము బోలు కాంత మధ్యము లెన్న అరటి బోదెల బోలు కాంత మా పెను దొడలు ॥ఏరి॥ కామిని సిరుదులు యిసుకదిన్నెల బోలు గడుసుతనం బెన్నగా నెవరి వశమన్న ॥ఏరి॥ ప్రకటంబుగ మ్రరిపూడిలో వెలకొన్న శ్రీహరికయినను వర్ణించ తరమాన ॥ఏరి॥

వచనం॥ ఇట్లుశూర్పణఖ రావణునితో చెప్పగావినిపదునాలుగువేల ఖరదూషణాది రాక్షసులనంపగా రాముండువాళ్ళనుసంహరించె. తరువాత రావణుండు మాయామృగమును గల్పించగా మాయామృగంబు వచ్చి పర్ణశాలప్రదేశంబున విహరించుచుండగా సీతామహాదేవిదానిని జూచి దానిచర్మంబు కావలెనని కోరగా దానిపదెచ్చుటకయిరాముడు బ్రయాణమైపోవగా మాయామృగముఅనేకమాయలచే అల్లిబిల్లిగనల్లుకొనియున్న పొదలన్నియు దిర్పగా రాముడుకోపముగలవాడయి తీవ్రబాణంబుతో డాగివేయగా హాలక్ష్మణాయని మృగముకూలెహాలక్ష్మణాయనుమాట భూపుత్రివిన్నదై ప్రాణంబులుదిగులొంది లక్ష్మణునితో నిట్లనియె.

సీత లక్ష్మణుని జూడ వెడలుమనుట.

24 వ కీర్తన—ఆదితాళం.

పొమ్మి రామునిజూడుమీ లక్ష్మణవేగ పొమ్మి రామునిజూడుమీ యీవేళస్వామికీయేమాయజరిగేనో ఆమాయకనకమృగమేల తెమ్మంటినో॥పొమ్మి॥ మాయసుందరి లేడి మర్మమూదెలియక చింతపడిశ్రీరాము దుఃఖించుచుండెను ॥పొమ్మి॥ చేసారిశ్రీరాము విపినాములోపల అచ్చట లక్ష్మణా అనివేడుచుండెను॥పొమ్మి॥ చింతతోశ్రీరాము నేలపైగూలెను సూర్యవేగముదాల్చి చూచైనైతివినీవు ॥పొమ్మి॥ మనసెంతనొచ్చేనో మతినెంతతలచెనో కపటాత్మయిదిమనకు కనిపెట్టుకున్నాది ॥పొమ్మి॥ యేరాక్షసునిచే యేమాయజరిగేనో అడవిలోమనకింక దిక్కెవ్వరూమరది పొమ్మి॥ పుడమిలో ధర్మపురీశుడయ్నియా రామునినీవిపుడు జూడ వేగమే పొమ్మి ॥పొమ్మి॥

లక్ష్మణుడు సీతతో రామునికి భయములేదని చెప్పుట.

25 వ కీర్తన—ఆటతాళం.

భయములేదమ్మ శ్రీరామునకు భయములేదమ్మా ॥భయ॥ భయములేదమ్మావ్రా మదిరాక్షిసీతమ్మఅడవిలోరామునికేమిభయముక లేదు ॥భయ॥ అమ్మరోనామాట సత్యంబుగానమ్మ మెట్టిరాక్షసు

వైన రామునికంటె మఱి ।భయ। నిలువనేర్తుగ తల్లీ భయమునొందవల దు నీయాజ్ఞగాని నేను ఈయరణ్యములోన ।భయ। నిన్నువంటిగ విడచి వెళ్ళితేను తల్లీ యేమి ప్రమాదంబు జరుగునోయని నేను ।భయ। బోవ వెరతును నేను సత్యంబుగానమ్మ నీభర్త రామునికి యేమి భయము లేదు ।భయ। ఊరికె నీవిపుడు చింతింపవలదమ్మ ఎవ్వడో రాక్షసుడు యీ మాయ జేసెను ।భయ। శ్రీకరముగ మరిప్రూడిలో నెలకొన్న కరిరాజ వరదునకు ఏమి భయము లేదు ।భయ।

సీత లక్ష్మణుని దూషించుట.

26 వ కీర్తన—ఆదితాళం.

నమ్మరాదె మగవారినెన్నటికైన నమ్మితే మోసంబు గల్గును లక్ష్మణా ।నమ్మ। అయ్యో లక్ష్మణ నీకీ యల్పబుద్ధి యేల బుట్టెనో అక్కటా ఏమి సేయుదు నేను ।నమ్మ। నిన్ను చాలగ నమ్మి యున్న నా నాధుడు తెగుటయిప్పుడు నిజము నామదికి దెలిసెను ।నమ్మ। ఇట్టసందు నీకు జిక్కెననుకోని నన్ను పొందవలెనని యున్నవాడవు ।నమ్మ। ఓహో హో తెలిసెను నీసాహసంబెల్ల ప్రాణంబులిప్పుడు నిలువతగదు నేను ।నమ్మ। తప్పక యిప్పుడే గోదావరిలోపడి ప్రాణము నీకిపుడు వప్ప జెప్పెద జూడు ।నమ్మ। పుడమిలో మరిప్రూడి పురయీశుడైనట్టి శ్రీరామచంద్రుని సాక్షిగ వినవయ్యా ।నమ్మ।

వ। ఇట్లనగ లక్ష్మణుండు శివశివా యని చెవులు మూసికొని పంచభూతంబులను వనదేవతలను సాక్షిగా బెట్టి అన్నవద్దకు లక్ష్మణుండరిగ.

రావణుడు సీతదగ్గరకు వచ్చి నీవెవరవని అడుగుట,

27 వ కీర్తన—ఆదితాళం.

ఎవరిదానవు నీవు ముద్దుగుమ్మ జెపుమ ఎందుకీవనమునకు ఏతెంచితే భామ ।ఎవ। కులమెయ్యది నీది వారిజాక్షి జెపుమీ యెవనికూతురవు యిందువదన జెపుము ।ఎవ। నీభర్త పేరేమి మామపేరెవ్వరు విశదంబుగా నాకు విన్నవించవె చెలియ ।ఎవ। యీఘోరవనమందు ఒక్కరితనీవు సంచరించనికు తగకారణము యేమి ।ఎవ। చెలియ నీపేరేమి జెప్పవు బోణి

హాహా కామినినీది ఎంత చక్కనిరూపె, ఎవరువిపినములో నిన్ను విడచివె
ళ్ళినవారు యెవ్వరో నాతోను జెప్పుమా భామిని ॥ఎవ॥ ధరణిలో మరి
పూడి పురవాసుడైనట్టి శ్రీహరి రాముని భార్యవలెనున్నావు ॥ఎవ॥
వచనం॥ రావణుండిట్లనిన సీత తనవృత్తాంతమంతయు జెప్పగా వీడు
బలిమితో నిను బట్టుకొని పోవుదునని తీసికొనిపోవుచుండెను.

సీత విలపించుట.

23 వ కీర్తన—ఆదితాళం.

హా రామహా రామహా రామ చంద్రుడా ఏమి సేయుదు నేనుయిప్పు
డి కొచ్చెటనూ ॥హా రా॥ ధారుణిమీద మీ ధర్మపత్నినినన్ను దానవు
డెవడొకడు బట్టుకొనిపోవుచు ॥హా రా॥ కొనిపోవుచున్నాడు యిట
కుగొబ్బున నీవు తడయక ఏతెంచి దైత్యునిబరిమార్చి ॥హా రా॥ విడి
పించుకొనిపొమ్ము వీరగ్రగణ్యుడ రవికులాంబుధి సోమదశరధతనయుడ
హా రా॥ హా రాజదేవేంద్ర హా గుణసాంద్రుడ ఏమిసేయుదు నేను యెవ్వ
రుదిక్కుచట ॥హా రా॥ కటకటా యాపైడి మృగ మేల నేగంటి పటుగతి
నిదానిపై భ్రమసి రాఘవుని ॥హా రా॥ నేలపొమ్మంటినో పాపిష్టినైనే
ను లలితమృగము యెంత పనిజేసెరామయ్య ॥హా రా॥ అతిపుణ్యుడైన
యాలక్ష్మణునీచాల దూలనాడితికటకట ఆద్రోహంబునన్ను ॥హా రా॥
ఏలపోనిచ్చావు ఏమి సేయుదు నేను వృక్షమువదలిన పక్షిరీతి నేనుంటి
హా రా॥ అయ్యో లక్ష్మణానిన్నా అనరానిమాటలు అనుటచేతను నేను
అనుభవింపుచునుంటి ॥హా రా॥ స్థిరముగ మరిపూడి పురమందు వెల
సిన హా రామ గుణసాంద్ర విడిపించుకొనిపొమ్ము ॥హా రామ॥
వచనం॥ యిట్లు సీతవిలపించుటను జటాయువనెడి పక్షిజూచి దశకంఠుని
నెదుర్కొనగా రావణుండు జటాయువునుకొట్టి సీతనులంకలోకి తీసుకు
వెళ్ళి అశోకవనమందు ఉంచెను.

రాముడు సీతేమాయెనని తమ్మునినడుగుట.

24 వ కీర్తన—ఆదితాళం.

భూపుత్రియేమాయెరా లక్ష్మణా వోయి మీవడనాయెటుబో

కొరా ధిమితకిటతధిగిణత ఆసీతయెటుబోయెరా తమ్ముడ వినుమిజా నకియెటుబోయెరా ॥భూపు॥ భూపుత్రివిడనాడి నాకెదురువస్తివి మాయ రావణబ్రహ్మ మాయజేసుకువెళ్ళే ॥భూపు॥భూపుత్రివడిలంక తలతొత్తిచూడదు భగ్నమైవసిలంక భగ్గుభగ్గునమండ ॥భూపు॥నట్టడవిలో సీత విడనాడన్యాయమా తమ్ముడవసిచాలా నినునమ్ముకుంటిని॥భూపు॥ వసిసిలేడినిజూచి పాపములాబడెసీతమాయమృగముకూడనే వెళ్ళిపోతిని భూపు॥ వెన్నెలకుతేటయినా వెలదిబంగరుకన్యా పుట్టిల్లెవదలెను అడవిపాలాయెను ॥భూపు॥ పండువెన్నెలచాయ వెలదిరోప్పంబోణీ పురుషుడెదైవమని వేడుకుంటుండేను ॥భూపు॥ బ్రతుకదు రామా సీతా బ్రహ్మయారుణ్యములో కారుటవిలో సీతా దుఃఖంపుచుండేను ॥భూపు॥ భూపుత్రియా సీతా భూదేవికూతురు జనకునింటనునేను ప్రేమతోదెచ్చితిని ॥భూపు॥ మందయానతనా దండమూలో ఎంత గుందూచునుండు నేవాలలక్ష్మణా ॥భూపు॥ మనలగానక సీతా యెంతోశోకించెనో ఏమిసేతుముమనము తమ్ముడలక్ష్మణా ॥భూపు॥ యెన్నాళ్ళకైనాను సీతానుకండ్లాను జూచెదనా నేను తమ్ముడులక్ష్మణా ॥భూపు॥ వసుధలో మర్రిపూడి పురమున సర్వేశ్వరుడు సీతనడవులపాలు జేసెరా దైవంబు భూపు॥

రాముడు సీత యేదని లక్ష్మణుని యడుగుట.

30 వ కీర్తన—ఆదితాళం.

యేదయ్యాలక్ష్మణా సీతా పర్ణశాలలో లేదెందుచేత యిదియేమొ యీవింత మధురవాణియు లేదు బెదరిపొదలలోనముగుదడాగిన దేమొ యే॥ సఖియని సుఖమెల్ల జూడసంపెంగ పూబోడినీడ నుదురుచంద్రునిబోలు అర్ధరాత్రివేళ పడతినడచినతోవ పండువెన్నెలగాచు॥యే॥ గుణశాలిమీవదిన గున్నమామిడిలాగు జనకూనికూతురు జనని జానకి సీత యెందుగానరాదు సీతదైవామీరిలీ వ్రాసెనువ్రాత ॥యే॥ వాసిగజన్నంపు పేటలోనున్నట్టి మాపూరియిప్పన్న మదినిదలచుచునుంట యేదయ్యా॥

రాముడు సీతనుగానక విలపించుట.

31 వ కీర్తన—ఆదితాళం.

హాసీత యెటుబోతివో జానకినీవు హాసీత యెటుబోతివో॥హాసీత॥ సీతా యెటుబోతివో ఏమిసేయుదును ఏమిసేయుదు నేనేను ఏలాగు తాళుదును ॥హా॥ వొంటిగ నను విడచి నలినాక్షినీవు జనుట ధర్మమా లలితాంగి బోజాలివో సీత ॥హా॥ వెలదినీకొరకు నే హరువిల్లు విరచితి పరశురాముని ప్రజ్ఞ భంగపరచితి నేను ॥హా॥ నీకుగా యీరెండు నిందేలు జగతిని ప్రాప్తించె నలినాక్షి నిన్ను నమ్మియుంటి ॥హా॥ కమలాక్షినీవు లేని కమరత్వమిక నేల భామినినీవు లేని జీవమిక యేలాను ॥హా॥ పూబోణి నిను బాసి నిమిషముండగలన మృగమధ్య నిను విడచి యేరీతినుందును ॥హా॥ ప్రాణములకంటె ప్రియమగు ఓసీత ప్రాణేశ నిను బాసి ప్రాణంబులతోను ॥హా॥ క్షీణదశ చే నేను బ్రతికియుండుటకంటె ప్రాణము విడుచుట భద్రము నాకింక ॥హా॥ ఏమయితివో నీవు తెలియ లేనయితిని తెలియలేనైతిని నినుగానలేనైతి ॥హా॥ నీవేనడచిన త్రోవ పండు వెన్నెలగాచు ఏత్రోవ వెళ్లితివో హా మదగామిని ॥హా॥ పయిడిమృగము యనిభ్రమసి నీ వడుగంగ నీదుకోర్కె దీర్చగను చను బోయినేను ॥హా॥ నిన్ను గోల్పోతిని, ఏమి సేయుదు నేను యీదుఃఖవార్ధిని మునుగుచుంటిని నేను॥హా॥ధరణిలో మరి పూడి పురపరమేశ్వరుడు నిన్ను అడవులపాలు జేసె నేమి సేదు ॥హా॥

వచనం॥ శ్రీరామునిట్లు విలపించుచున్న సమయమున జటాయువుండు యావృత్తాంతమంత రామునితో జెప్పగా వినిన అంతట జటాయువుండు మృతిజెందగా జటాయునకు అగ్నిసంస్కారములొనర్చి తగక్రియలన్ని జరిపి శబరియిచ్చిన పండ్లను భక్షించి వృక్షాద్రియందు హనుమంత ముద్దరగువార్లను గని కిష్కింధకే తెంచి వాలినిజంపి సుగ్రీవునకు పట్నంబుగట్టి సీతజాడలు చూచుటకు వానరులను బంపించుటకు ప్రయత్నము జేయుచుండె.

సీత రామునికోసము దుఃఖించుట.

32 వ కీర్తన—అటతాళం.

ఇక రాముని కండ్లజూచెనా నేను ఈ చెరలోనుంచి వెళ్ళెనా అకట

విభుడునన్ను నాడు మరిచెనేమొ ఒకరింటనేనిప్పుడున్నా దియెరుగాడు॥ఇ॥ నన్ను పెండ్లాడిన రాముడు యేలనాజాడలోకిరాకున్నాడు ఎన్నడునాకౌగిలెడబాసియుండడు పన్నుగ నేటికిపదినెలలాయెను॥ఇక॥నాముద్దులామరిది లక్ష్మణానీతో తామసపడితినిసద్గుణ నామాటలెన్నగ నాటినొచ్చెనునీకు వేమారుదూరనుగ విశిచిపోతివినన్ను॥ఇక॥హారఘువీరనిన్నాసితీ నిద్రహారాలుమొదటికిరోసితీ కోరుచున్ననీపురుషదేహము శృంగారముగకండ్లగప్పినట్లున్నాది॥ఇక॥ఈవిరహమునకెట్టులోర్తును రామునెప్పుడుకౌగిటజేర్తును భావజ్ఞుడయిన నాపతిపాదములుబట్టి చేతులనిండచెయ్యనెనోచెన॥ఇక॥కారుణ్యమైనవారెవ్వరుశ్రీరాముల దెచ్చువారెవ్వరు ఈరాక్షసుడునన్ను యిటుదెచ్చినవారిని వారితోదెల్పేటివారెవ్వరున్నారు॥ఇక॥పూనిథ్యానింతు నాస్వామిని ధర్మస్తుతినరహరియైనశ్రీరాముని నానోముఫలమింక నెన్నాటికీడేరు భానువంశజుడిందు పయనమైరాడేమొ ॥ఇక॥

శ్రీరాముడు హనుమంతుని లంకకు వెళ్లుమ్మనుట.

33 వ కీర్తన—ఆదితాళం.

వేగమెరమ్మిలంకకు శీఘ్రమె వెళ్ళుము వేగమెరమ్మివెళ్లుమి లంకకుక్షేమము జెపుమ వాయుతనూభవ ॥వేగ॥ లంకకువెళ్ళియక్కని జూచిజంకులేక ఉంకించిరాటుమి॥వేగ॥ముద్దుటుంగరము ముదితకు నీవిమ్ము ముందుగరావణుదృంచెనునుమీ ॥వేగ॥

శ్రీరాముడు సీతజాడలు జూడమని ఆంజనేయుని బంపుట.

34 వ కీర్తన—ఆదితాళం.

సీతజాడలుజూడుమా అంజనిలోక మాతజాడలుజూడుమా॥సీ॥ ఖ్యాతిగనివేగిసీతాక్షేమముజూచి జేతామునకుజేరి బాతినంతయుదెల్పు సీత॥ మాయవేషములచే మరినిన్ను రాక్షసులు మనమునాటింతురుగుమరచివడబడకేగ॥సీ॥వానరోత్తమలంక వకనూరామడగలదు వారాధిదుగొగినుమావడిగ జనియునీవు॥సీత॥ఆలంకపురమంత అందమైయుండును అదిజూచిమురువాక హరిపతినిగైకొమ్ము ॥సీత॥ ధరణిలోమగటూరి

వరకేశవపురిచాల నిరతాము నీమది మరిమరి దలచుచు ॥సీత॥ ఇసుపుర
కొంత మువరశరథీశునినేలే హరిసంతము మదినిల్పి సరసిజాక్షి చూడు॥సీ॥

హనుమంతుడు జాంబవంతాదులతో సీతను వెదుక వెళ్లుట.

35 వ కీర్తన — ఆటతాళము.

శ్రీమంతుడైనట్టి శ్రీహనుమంతుడు సీతనువెదుక సాగెను స్నే
హితులతో ॥శ్రీ॥ అతిరూపవంతుడు అంజనితనయుడు ఆమహేంద్రము
నెక్కెను స్నేహితులతో ॥శ్రీ॥ కొండపైచరియింప రెండవ సూర్యునిరీతి
నుండి వెల్గందెనయ్య॥శ్రీహను॥ దండిగ హనుమంతుడు దాటనూకించగ
కొండ జవజవలాడను ఆనమయమున ॥శ్రీ॥ వింతైన బంగారు బంతిరూ
పున హనుమంతుడు బోవుచుండె ఆసమయమున ॥శ్రీ॥ మున్నీటిసముద్ర
ముందరమైనాకమును జూచి కాళ్యాదిఘనమును యాలోచించి ॥శ్రీ॥ శ్రీ
రామునిసేవ జేసినవారికి మరణము లేదనిబల్కుచు హనుమంతుడు॥శ్రీ॥
లంకాకైనుర్రె వార్ధిలంఘించదలచియు శంకయించుక లేకచరములుజో
డించి ॥శ్రీ॥ కుప్పించిహనుమంతుడు ప్పరంబునకెగయ అప్పుడెడుప్పొంగె
నుఆసాగరము ॥శ్రీ॥ సువేలాద్రికిబోయి సుఖముగనుండగ సూర్యుడస్త
మించె చుక్కలుగనుపించె ॥శ్రీ॥ దేవతులెత్తిన దీపంబుకైవడి దివినిచం
ద్రుడు వెల్గెనుఆసమయమున ॥శ్రీ॥ లంకదేవిడివద్ద లంకిణినిజూచి పొంక
మణిగించెనయ్య ॥శ్రీ॥ ఆలంకలోపల అతిచిత్రములుజూచి ఆనందమొం
దెనయ్య ॥శ్రీ॥ గొప్పైనమేడలు గోపురంబులు మొదలు అవిచాలజూచె
నయ్య॥శ్రీ॥వజ్రములుచెక్కిన వరమైన శ్రేణిలుఆవిచాలజూచెనయ్యా
శ్రీ॥ పగడంపుతిరిగొట్టిమంచములపై నిద్రబోవుచునుండిరి రాక్షస
స్త్రీలు॥శ్రీ॥ కల్లునుమాంసమును పెల్లుగభక్షించి ఒడలు తెలియక యుం
డిరి రాక్షసస్త్రీలు ॥శ్రీ॥ ఒడలు తెలియక స్త్రీలు పడుకున్న సమయమున
చన్నులు వెన్నులు చంకపొక్కిళ్లును ॥శ్రీ॥ తొడలు మెడలుబయలు వడ
గజూచియుగుండె ఝల్లనిచింతించెను శ్రీహనుమంతుడు ॥శ్రీ॥ రాము
దేవిని వెదుక రాత్రివచ్చితి నేను ఈపాపమునుజూచితి శ్రీహరిరామ॥శ్రీ॥

ముక్కుడిముండ యెటుబోయె బొడగనుపించ దెక్కడదాచితివో దానిఎ| కాననమునసంచరించగా వారిని ఖరదూషణులెదిరించగా దానవులను జూచి ధైర్యముతో నిలచి తానొక్కడెద్రుంచెదండి శూరుడు రాముఎ|| లవణసముద్రము దాటడవచ్చి లంకనుకొనగోటమీటడ భువనాపాలుడు రామతరపురిధాముడు రవికోటితేజుడు రామచంద్రులగుర్తు |ఎరుగ||

41 వ కీర్త్న—ఆటతాళం.

రాముభార్యనురా రావణవినర రాచకన్యనురానీతలద్రుంతులో కమాతనురా నన్నంటకు రాచకన్యనుతా ||రా|| భూపతులు మెచ్చగ శివునివిల్లువూనిచిరువగను ఆపదమున నన్ను పెళ్ళాడినట్లుగ సీత మహాతి శేషగిరి దానవరుడైన|| రా|వాలినెరుగవురా నిన్నెసప్త సాగరములముంచెను అటువంటివానిని ఒక్కశరమున ద్రుంచివాలితమ్ముని పట్టమేలించినరఘు ||రా|| తాటకిని ద్రుంచెను నీకొరకై యాతారములుదాల్చెను వాలాయముగ విశ్వామిత్రి యాగముగాచి రాతిని నాతిగజేసిన శ్రీరఘురాము| మారీచమాయలేడిని పంపియునన్ను చోరననుదెచ్చితివి ఉండదు నీలంక దగ్ధమైపోవును పండంటినీలంక పాడైపోవునునమ్ము ||రా|| తొల్లినీలంకలోను రావణ వినరనీతోడబుట్టితిని తోచదటరనీకుదుర్మార్గతులర ఆచక్రధరుని శరణనరమవవినర ||రాము...నురా||

సీతారావణుల సంవాదము

42 వ కీర్తన 35 వ కీర్తన శేషము

పణతిరొనాకోర్కె బాగుపరచితెనిన్ను పట్టంపుదేవిగజేతునె ఓసీత|| అనిరావణుడుబల్క తృణముచేతనుబట్టి కోపించిపల్కెనయ్యా సీతాదేవి| కోపించిపల్కెనుకొమ్మా సీతాదేవి పాపాత్మనీవు నీబంధువులతోడను మృతిబొందుటకునీవు మతిలేకపల్కెవె బుద్ధినాలోచించరా ఓరావణ| అనిపల్క రావణుడు అప్పుడుకోపించి తిరిగిలంకకుబోయెను పాపాత్ముడు|| కాపున్నవారలు కాంతను భయపెట్టి కరువసాగిరి కొందరు ||సీతమ్మను||

త్రిజటకలగని సఖియలతో జెప్పుట.

43 వ కీర్తన—ఆదితాళం.

కలగంటినోయమ్మ కలగంటినేచెలి కలలో శ్రీరాములురాగ కలగంటిని॥కల॥ కారుణ్యముగ లక్ష్మణుడు వెంబడిరాగ చారుగజము నెక్కి శరచాపములుబూని లంకకు యిప్పుడు వచ్చినట్లుగ నేను ॥కల॥ మురయుచునే తెంచె తెల్లనివస్త్రములు శోభిల్లగ దాల్చి ధరణిజనుగూడి వుత్తరదిక్కువారుకపులుబోయి శ్వేతగిరిమీదను నిలుచుండెవారంత॥క॥ పొందుగ రావణుడు పుష్పకమెక్కియు భూమిపై బడునట్లుగంటినే ప్రా యమ్మ మందిరావణుగూల మనరాక్షసులు వెడలి అందరుయిప్పుడు దక్షిణకుబోయిరి॥కల॥ వెడలెకుంభకర్ణ లొట్టిపిటనెక్కియు వెడలెఘన కాయుడు ఇంద్రజిత్తుడు మొదలుగా గలవారలు నూనెతలతోనుగార్ధభములనెక్కి నెడలెలంకలోన్నుండి॥కల॥ చెలగిమిత్రులుగొల్వ అతివైభవముతోడ సుందరముగ స్త్రీలు పుష్పములుచల్లగ ఎలమితో తెల్లని ఏనుగపైనెక్కిఘనవిభీషణుడు రామునన్నిధికిజేరెను॥కల॥యిక సీతమ్మకు జయము రావణునికపజయము ధరణిపురిపూడి పతియైన రాములు సకల శుభములతోడ జానకిని కూడును ॥కలగంటి॥

సీత శోకించుట.

44 వ కీర్తన—ఆదితాళం.

ఎంతోశోకించిన యెవరుగావరారు చింతాబ్రతుకేలనమ్మాత్రిజటనాకు ॥ఎంత॥ చిన్ననాటనుండి శ్రీరామువిడువక ప్రేమతోనుంటిని భామరోయీనరికి॥ఎంత॥ కైకవరమున మేముగారుటడవులకేగి కష్టపడి యుంటిమి గాంతరో యీనరికి ॥ఎంత॥ ఆరుమాసములాయె ఆరాము నెడబాసి నిద్రాహారము లేదు నెలతరోయీనరికి॥ఎంత॥చింతేలనోయమ్మ శ్రీరామ్ములెల్లరుగో వార్ధిదాటివచ్చెవనితరో చూడుము॥ఎంత॥ధరనుమ రిపూడిపురధాముడుస్వామి దాసూనికృపజూచి దశరాధరాములు॥ఎం॥

హనుమంతుడు సీతతో రామునివృత్తాంతము జెప్పుట.

45 వ కీర్తన ఆటతాళం.

పల్కెహనుమంతుడు సీతమ్మకు తెలిసెటట్టుగనప్పుడు బలువైన

చెట్టుకొమ్మలనకుమగూర్చుండిజలజాక్షుడైన రామునివృత్తాంతమునంత ॥ప॥ అన్నిమాటలువండలుజానకిచెవులకమృతమధురంబులు అదివినిమైథిలియాశ్చర్యపడిచూచి యిది రావణుని మాయయిపుడాయననుకోగా॥

46 వ కీర్తన—ఆదితాళం.

భోగిశయనవేళ్రిలి భూషణంబుయిది భూపుత్రి గైకొనుమా ॥సీతమ్మ॥ హరిభంజనుడనేను అంజనిపుత్రుడను అమ్మానామునివినవే॥ ॥సీతమ్మ॥మాయవేషములని మహిసుతిమతియందుమారజనకుసివేడగ॥ ॥సీతమ్మ॥విశ్వరూపముజూపయింతి యాసీతమ్మ వీక్షించిబల్కెనపుడు॥ ॥సీతమ్మ॥భూమిజగైకొనిభూషణము తనచేత భోగిశయనుని దలచెనురా ॥సీతమ్మ॥

సీత వుంగరమునుజూచి దుఃఖించుట.

47 వ కీర్తన—ఆదితాళం.

వుంగారమాముద్దుటుంగారమయ్యయ్యో రంగైన రాముచ్రేలుంగారమా॥వుం॥ఎగురరెక్కలులేవు నడువకాళ్ళులేవు ఏలాగువచ్చితివే వుంగారమా॥వుం॥నాడగ్నిసాక్షిగనన్ను పెండ్లాడిన నాథుడుక్షేమమా వుంగారమా॥వుం॥ యీమాయరాక్షసుడు నన్నుదెచ్చినయట్లు నిన్నుదెచ్చినాడ వుంగారమా॥వుం॥పతినన్నుయెడబాసి పరదేశమునునుండె సమకూర్చలేవైతివే వుంగారమా ॥వుంగార॥

48 వ కీర్తన—ఆదితాళం.

రఘువంశకులతిలక రామచంద్రులంపి చూచిమాట్లాడనమ్మా సీతమ్మ॥రఘు॥పగవాణ్ని గానమ్మపాదసేవకుడాను పతియిచ్చిననుబంపు మాసీతమ్మ॥రఘు॥చింత లేలనోయమ్మ పంతముతో విడిలంకఒక్కగడియాలోగాల్తునమ్మ సీతమ్మ॥రఘు॥వార్ధిదాటితినమ్మ వాయుపుత్రుడనే నువార్తిచ్చినన్నుబంపుమాసీతమ్మ నిద్రాహారములేక నిన్నేదలచియుంటే నేడె కనుగొంటినమ్మ సీతమ్మ ॥రఘు॥ ఏమమ్మవకమారు మోమెత్తి చూడవుయేమిసేయుదునోయమ్మ సీతమ్మ॥రఘు॥ముదముతో రాముడుముద్దుటుంగరమంప నేనువచ్చితినోయమ్మా సీతమ్మ॥రఘు॥ భూనా

యకుడు నన్ను పురికొల్పి బంపేను నిజముగ నమ్మ నమ్మ సీతమ్మ ॥రఘు॥ శ్రీలక్ష్మీకరమైన శ్రితమర్త్రిపూడినుపోషించునట్టి యాపోషకుడు వినుమా ॥రఘు॥

49 వ కీర్తన—ఆదితాళం.

